# నూతన భవనాలకు 36 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులు

**కొండాపూర్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** కొండాపూర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన కార్యాలయం, సొసైటీ భవన నిర్మాణానికి ఎస్‌డిఎఫ్ నిధుల నుండి 36 లక్షల రూపాయలు కేటాయించినందుకు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డికి ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయని పని ఇచ్చిన ఆరు గ్యారంటీలను పదినెలల్లో 70శాతం పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.

ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ రామ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాకుల కుమార్, పిఏసిఎస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, సదాశివపేట మండల పార్టీ అధ్యక్షుడు సిద్దన్న, మాజీ ఎంపీటీసీ నర్సింహ రెడ్డి, మాజీ సర్పంచి రుక్మోద్దీన్, ప్రభు దాస్, సొసైటీ డైరెక్టర్లు, వార్డ్ మెంబర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


నాయిని సందీప్ ఆధ్వర్యంలో

## ఉచిత భగవద్గీతల వితరణ

**గజ్వేల్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు నాయిని సందీప్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం భగవద్గీత జయంతి సందర్భంగా ఉచితంగా భగవద్గీతలను వార్డుప్రజలకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి జ్ఞానమార్గాన్ని అందించిన దివ్యోపదేశం, అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగులను నింపిన మహత్తర సందేశం కర్మ సిద్ధాంతాన్ని ప్రభోధించి మనలను కార్యోన్ముఖులను చేసే విశ్వవిరాట్ స్వరూపం భగవద్గీత అన్నారు. గీత అంటే కేవలం భక్తి, వేదాంతమే కాదు, మనిషిని నడిపించే ప్రాణశక్తి, మనిషిని మనిషిగా మార్చే జ్ఞానదీపిక అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు చెప్యాల వెంకటరెడ్డి, మదుగురి నర్సింహా ముదిరాజ్, సోషల్ మీడియా కో-కన్వీనర్ రోహిత్ పాల్గొన్నారు.

## శిక్షణ అందుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్‌టౌన్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని డా. మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థ (ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డి)లో శాసనసభ్యులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో బుధవారం నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొని శిక్షణ అందుకున్నారు. శాసన సభ్యులకు శిక్షణ నిర్వహించడం బాగుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి పేర్కొన్నారు.

## పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, డిసెంబరు 11, ప్రభాతవార్త:** పటాన్‌చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సాయంత్రం జలమండలి అధికారులతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. జలమండలి ఆధ్వర్యంలో ఓ ఆర్ ఆర్ ఫేజ్ 2 పరిధిలో చేపడుతున్న రిజర్వాయర్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి, ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించాలని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో జలమండలి ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల ప్రగతిని అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ప్రధానంగా బొల్లారం బీరంగూడ అమీన్పూర్ తెల్లాపూర్ పరిధిలో రిజర్వాయర్ల నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. రాబోయే 15 రోజుల్లో పంపింగ్ పనులు సైతం పూర్తి చేసి నీటిని విడుదల చేసేందుకు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. కాలుష్య జలాలతో ఇబ్బంది పడుతున్న బొల్లారం మున్సిపల్ పరిధిలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. పైపులైన్ల లీకేజీ విషయంలో త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జలమండలి జిఎం సుబ్బారాయుడు, డీజీఎంలు చంద్రశేఖర్, శివకుమార్, ఏఈలు ప్రవీణ్, పూర్ణేశ్వరి, శ్రీనివాస్, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి ప్రత్యేకనిధుల కేటాయింపు

-మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 11 ప్రభాతవార్త:** మెదక్ నియోజకవర్గంలోని ఏడుపాయల దేవస్థానం, చర్చి, పోచారం అభయారణ్యాలను టూరిజం స్పాట్‌గా ఏర్పాటు చేస్తామని, ఈ నెల 25న జరిగే క్రిస్మస్ వేడుకలతో పాటు చర్చి దేవాలయానికి వందేళ్ళు అవుతున్న సందర్భంగా మహా దేవాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారని మెదక్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతే కాకుండా స్పెషల్ డెవలప్‌మెంట్ నిధుల నుండి చర్చి, ఏడుపాయలకు నిధులు రానున్నట్లు ఆయన తెలిపారు.

## రెస్ట్‌రూమ్స్ యజమానులతో ఎస్ఐ సమావేశం



రెస్ట్‌రూమ్స్ యజమానులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ మహమ్మద్ గౌస్

**కొల్చారం, డిసెంబరు 11, ప్రభాతవార్త:** కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారులో ఏడుపాయలకు వెళ్లే దారికి ఇరువైపులా ఉన్న రెస్ట్ రూమ్స్ యజమానులతో బుధవారం కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెస్ట్ రూమ్స్‌ను ఏ విధంగా నిర్వహించాలో విధి విధానాలు వారికి తెలియజేయడం జరిగింది. వచ్చే వారి దగ్గర నుండి ఐడీ ప్రూఫ్ తీసుకోవాలని, రిజిష్టర్ మెంటైన్ చేయాలని, సీసీ కెమెరాలు పెట్టాలని సూచించారు. ప్రతి రోజు అక్కడికి వచ్చే వారి వివరాలు పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని ఎస్ఐ మహమ్మద్ గౌస్ హెచ్చరించడం జరిగింది. గత కొన్ని రోజుల క్రితం ఓ రెస్ట్ హోమ్‌పై పోలీసులు దాడి చేసిన జూదరులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# పక్కా గృహాల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ మను చౌదరి



సర్వేను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా, పద్బందీగా సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఇందిరమ్మ కమిటీ సిబ్బందిని ఆదేశించారు. సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని 10వ వార్డులో, సిద్ధిపేట అర్బన్ మండలం మిట్టపల్లి 3వ వార్డులో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జిల్లా కలెక్టర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికే ఇందిర్మ ఇండ్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఇది వరకు నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులలో ఇందిర్మ ఇళ్ల కోసం అర్హులైన లబ్దిదారుల వివరాలను సర్వేయర్లు మొబైల్ యాప్ నమోదు చేసే తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎటువంటి పొరపాట్లకు అస్కారం లేకుండా వివరాల నమోదు జరగాలన్నారు. ఇంటి స్థలం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్‌లు పరిశీలించుకొని అవి సరైనవని ధృవీకరించుకున్న తర్వాతనే యాప్‌లో నమోదు చేయాలన్నారు. గ్రామాల్లో, మున్సిపాలిటీలో ఈసర్వేలో అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకునే విధంగా ప్రజలను చైతన్యపరచాలన్నారు. అర్హులైన ఏ ఒక్కరూ మిస్ కాకుండా అత్యంత పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అర్బన్ తహశీల్దార్ సలీం, ఎంపిడిఓ, సూపర్‌వైజర్లు, సర్వేసిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు

## మాజీ మంత్రి హరీష్‌రావు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు విమర్శించారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీమంత్రి హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రావడానికి అడుగడుగునా అడ్డుపడ్డది కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ద్రోహులచరిత్ర ఆనాడు ఆంధ్ర లాబియింగ్‌కు తలొగ్గి ఉన్న తెలంగాణను ఆంధ్రలో కలిపించే కాంగ్రెస్ ఫజల్ అలీ కమిషన్ సిఫారసులను తుంగలో తొక్కింది నెహ్రూ అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు పొట్టన పెట్టుకున్న అమరులకు నిదర్శనం అసెంబ్లీ ముందు అమరవీరుల స్తూపం 369 మందిని కాల్చిచంపింది కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. 2001లో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పార్టీ ఏర్పాటుచేయకుంటే పోరాటం చేయకుంటే అసలు తెలంగాణ మాటే లేదు. 66 సంవత్సరాల టిడిపి, కాంగ్రెస్‌పాలనలో జై తెలంగాణ అంటే పాపం, అలాంటి సమయంలో కెసిఆర్ పార్టీని ఏర్పాటుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కెసిఆర్ కిట్‌ను నిలిపి వేయడం ఏమిటని హరీష్‌రావు కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు సరిగ్గా అమలు చేయడంలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆయా గురుకుల పాఠశాలల్లో 49మంది విద్యార్థులు చనిపోయారన్నారు. ఇదేనా కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పు అని హరీష్‌రావు అన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, డిసిసిబి వైస్‌ఛైర్మన్ పట్నం మాణిక్యం, బిఆర్ఎస్ నాయకులు నాగరాజు గౌడ్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై పంక్చర్‌తో వాహనదారుల అవస్థలు

## వాహనచోదకులు పడుతున్న ఇబ్బందులు



జాతీయ రహదారిపై ఇరుక్కుపోయిన లారీ దృశ్యం

**మనూర్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** 161బి జాతీయ రహదారి నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యతను పాటించకపోవడంతో వాహనచోదకులు నిత్యం అవస్థలు పడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ ఆడిందే ఆటగా, పాడిందే పాటగా రోడ్డు నిర్మాణం చేస్తున్నారని వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన రవాణాసౌకర్యం కల్పించేందుకు కోట్లాదిరూపాయలు మంజూరు చేస్తున్నా కాంట్రాక్టర్ తన ఇష్టారీతిగా రోడ్డు నిర్మాణం పనులు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. రోడ్డునిర్మాణం కొరకు ప్రభుత్వం 518కోట్ల రూపాయలతో నిజాంపేట్ నుంచి నారాయణఖేడ్ మీదుగా మనూర్, న్యాల్‌కల్ మండలాల గుండా కర్ణాటకలోకి బీదర్ పట్టణం వరకు 46కిలోమీటర్ల రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. రోడ్డు నిర్మాణంలో బొడిగెరాళ్లతో పాటు నాసిరకం మట్టిని వాడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగానే కాంట్రాక్టర్ ఇష్టారీతిగా రోడ్డును నిర్మిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొరంపై ట్యాంకర్లతో నీటిని చల్లుతూ రోడ్డు నిర్మాణం పనులు కొనసాగాల్సి ఉండగా నీటిని సక్రమంగా వాడకపోతుండటంతో దుమ్ము, ధూళి లేస్తుండటంతో అటుగా ప్రయాణించే ప్రయాణికులు పాట్లు పడుతున్నారు. అటుగా వెళుతున్న వాహనాలు తరుచూ ప్రమాదాలకు గురవుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నాణ్యతగా రోడ్డును నిర్మించేలా పర్యవేక్షణ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆరోగ్యంపై అవగాహన ఎంతో అవసరం

సిపి డా॥అనురాధ



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సిపి డాక్టర్ అనురాధ పోలీసు అధికారులు, సిబ్బంది

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలీసు అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధి నిర్వహణలో ఉండడం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని సిపి డాక్టర్ అనురాధ అన్నారు. సిపి కార్యాలయం ఆవరణలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావరితో పూర్తిగా భిన్నంగా ఉంటుందని ఇందుకుగానూ ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నడక, వ్యాయామం, యోగా, రన్నింగ్ లాంటివి దినచర్యలో భాగంగా చేసుకోవాలన్నారు. 320 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో కంటి, పిల్లల, జనరల్ డాక్టర్లు సురేష్‌రెడ్డి, మమతారెడ్డి, రవితేజగౌడ్, సంతోష్‌కుమార్, మంజునాథ, దుర్గరెడ్డి, సాయిశ్రీ తదితరులు వైద్య పరీక్షలు నిర్వహించారు. కాగా శిబిరంలో సిపి డాక్టర్ అనురాధకు వైద్యులు కంటి, షుగర్, బిపి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు మల్లారెడ్డి, రామచంద్రరావు, సుభాష్‌చంద్రబోస్, మధు, ధరణికుమార్, రాజేష్, కార్తీక్, వాసుదేవరావు, విద్యాసాగర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నేతలు



గ్రంథాలయాన్ని పరిశీలించిన గ్రంథాలయాలసంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, కాంగ్రెస్ నేతలు

**నర్సాపూర్ డిసెంబరు 11. ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని జిల్లా గ్రంథాలయాన్ని బుదవారం కాంగ్రెస్ పార్టీ నాయకుల సందర్శించి పరిశీలించారు. ఈమేరకు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ సుహాసినిరెడ్డి తో పాటు కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డిలు సందర్శించారు. ఈమేరకు ఈ గ్రంథాలయానికి కొత్తగా ఫర్నిచర్ టేబుళ్ళు, కుర్చీలు, బెంచీలు, ఆల్మారాలు, రాక్స్‌లు వచ్చినందున వారు పరిశీలించారు. ఈ గ్రంథాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. ఈమేరకు ప్రభుత్వం నుండి నిధులు వచ్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈమేరకు కాంగ్రెస్ నాయకులంతా గ్రంథాలయాన్ని మొత్తం తిరిగి చూశారు.

ఈ గ్రంథాలయాన్ని సందర్శించిన వారిలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు మల్లేషం, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, నాయకులు హబీబ్‌ఖాన్, రశీద్, అజ్మత్, మాల్లేష్‌యాదవ్, శ్రీశైలం యాదవ్, సురేశ్‌నాయక్, దుర్గేష్, హరీష్, పాల్గొన్నారు.

## సరిహద్దులో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



పోలీసుఠాణా భవనాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ రూపేష్ చెన్నూరి

**నాగల్‌గిద్ద, డిసెంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్ర సరిహద్దులో విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మోర్గి చౌరస్తాలో నిర్మిస్తున్న నూతన పోలీసుఠాణా భవననిర్మాణాన్ని ఎస్పి పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పి రూపేష్ చెన్నూరి మాట్లాడుతూ భవననిర్మాణ పనులను నాణ్యతగా త్వరగా నిర్మించాలని సంబంధితులకు సూచించారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ డిఎస్పి వెంకట్‌రెడ్డి, సిఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ సాయిలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## బూత్‌స్థాయి నుండి బిజెపి పార్టీ బలోపేతం



అధ్యక్షులకు నియామకపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**గజ్వేల్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** బిజెపి పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు 1 ప్లస్ 11 కమిటీని పార్టీ శ్రేణుల సమక్షంలో ఏకాభిప్రాయంతో నియమించాలనే పార్టీ ఆదేశానుసారం బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముట్రాజ్‌పల్లిలో 197,200 బిజెపి బూత్‌లలో నూతనంగా అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందని బిజెపి పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్, సీనియర్ నాయకులు వెంకట రమణ, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కుడిక్యాల రాములు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 197, 200 బూత్‌లలో అధ్యక్షులుగా బోడ్ల రమేష్, బోడ్ల శివకుమార్, ప్రధానకార్యదర్శులుగా దేవులపల్లి రాజశేఖర్, మాదగారి స్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మర్కంటి ఏగొండ, యువమోర్చా జిల్లా కోశాధికారి ఆర్‌కె.యాదవ్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు నర్సింహ ముదిరాజ్, నాయకులు మర్కంటి పోచయ్య, ప్రవీణ్ గౌడ్, మర్కటి రాములు, మాదగారి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు అందని కూలీ డబ్బులు



మాట్లాడుతున్న డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** ఉపాధి కూలీలు చేసినపనికి కూలీ డబ్బులు నెలలు గడుస్తున్నా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామంలో ఉపాధికూలీలు చేస్తున్నపని వద్దకు వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిచెడ్ నుండి కొల్గూరు వరకు రోడ్డుపక్కన ఉన్న చెట్లచుట్టూ గడ్డిచెక్కడం, ఇతరపనులు గత ఐదునెలల క్రితం చేసినప్పటికీ ఇప్పటివరకు రూపాయి కూడా రాలేదన్నారు. వేతనాలు రాకపోతే కూలీలు రానున్నరోజుల్లో ఉపాధి హామీపథకం పనికి వెళ్ళాలంటే ఆందోళనకు గురవుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.300 పేరుకే కానీ, కూలీలకు రూ.100 నుంచి రూ.200 వరకు మాత్రమే అందుతున్నాయని పేర్కొన్నారు. అలాగే నవంబరు 26 నుండి జనవరి 26 వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమ కరపత్రాలను ఆవిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కూలీలు మల్లయ్య, యాదయ్య, బుచ్చయ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని వెల్డర్ మృతి

**చౌటకూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు సమీపంలో సంగారెడ్డి-నాందేడ్ అకోలా 161వ జాతీయ రహదారి సర్వీసు రోడ్డుపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. పుల్‌కల్ ఎస్ఐ క్రాంతికుమార్ పాటిల్ కథనం ప్రకారం ఇందుకు సంబందించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సదాశివపేట పట్టణం నయాజ్‌నగర్‌కు చెందిన మహమ్మద్ శాబొద్దిన్(39) వెల్డింగ్‌పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడన్నారు. మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామశివారులో ఏర్పాటు చేసిన దాబా హోటల్లో వెల్డింగ్‌పనులు చేసేందుకు సంబంధించిన పనిముట్లను కొనుగోలు చేసేందుకు ద్విచక్ర వాహనం (టీఎస్ 15ఈ 4270)పై చౌటకూరు గ్రామానికి వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ (టిఎస్‌ఈవీ 8425) డ్రైవర్ మంగలిబాబు మోటారు సైకిల్‌ను ఢీకొట్టాడన్నారు. ప్రమాదంలో శాబొద్దీన్‌కు బలమైన గాయాలు కావడంతో అంబులెన్స్‌లో జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ శాబొద్దీన్ మృతిచెందాడని తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారన్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించి ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## గీతా జయంతి సందర్భంగా సామూహిక గీతా పారాయణాలు



సామూహిక గీతా పారాయణాలు నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త:** శ్రీశృంగేరి జగద్గురు మహాసంస్థానము, అశోక్‌నగర్ శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవాలయం, శ్రీ రామకృష్ణాశ్రమం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకృష్ణ గీతాజయంతి కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సామూహిక గీతా పారాయణాలతో ఆ ప్రాంగణమంగా మారుమ్రోగింది. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రసంగకర్త డాక్టర్ అనంతలక్ష్మి, బ్రహ్మశ్రీ జటావల్లభుల రామమూర్తి, బ్రహ్మశ్రీ పప్పు నాగేశ్వరరావు, సిఎస్.రాజు, కందాడై శ్రీనివాసాచార్య స్వామి, డాక్టర్ హేమ, ఎస్.విజయలక్ష్మి, ఇందిర, డాక్టర్ లీల, సుభాషిణి, లీల, పరిమళ, ఆదిలక్ష్మి, లీలావతి, గాయత్రి పంచాగ్నుల రామకృష్ణశర్మ, ఎస్.రామకృష్ణారావు, సుబ్బారావు, లింగంరాజు, కృష్ణ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 'ఎదురుచూపులు' కవితాసంకలనం ఆవిష్కరణ సభ



'ఎదురుచూపులు' కవితాసంకలనం ఆవిష్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త:** కొసరాజు ఆర్తి, జాహ్నవి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్, కొసరాజు ఆర్తి జయంతి సందర్భంగా కొసరాజు సామ్రాజ్యం సంపాదకత్వంలో ప్రచురించిన 'ఎదురుచూపులు' కవితాసంకలనం ఆవిష్కరణ సభ బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో నేటినిజం పత్రిక పత్రిక ఎడిటర్ బైసా దేవదాస్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో సాహితీవేత్త డాక్టర్ వై.రామకృష్ణారావు, సాహితీకిరణం గౌరవ సంపాదకులు గుదిబండి వెంకటరెడ్డి, సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, సలహాదారు పెద్దూరి వెంకటదాసు, ఆధ్యాత్మిక రచయిత, విమర్శకులు డాక్టర్ పులివర్తి కృష్ణమూర్తి, సాహిత్యాభిమాని కొసరాజు బాబూ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'కన్నవారి కలలు– పిల్లల బాధ్యతలు' అనే అంశంపై సాహితీకిరణం సౌజన్యంతో నిర్వహించిన కవితల పోటీల విజేతలకు బహుమతులు అందించారు.

## సిఎం కప్ క్రీడోత్సవాలు ప్రారంభం



క్రీడాకారులుతో తహసీల్దార్ భీమయ్య

**కంటోన్మెంట్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ జింఖానా మైదానంలో మండల స్థాయి పోటీలు బుధవారం జరిగాయి. మారేడ్ పల్లి తహసీల్దార్ భీమయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు. మండలం పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఖోఖో, వాలీబాల్, రన్నింగ్ తదితర అంశాలులో పోటీ పడ్డారు. విజేతలకు గురువారం బహుమతులు ప్రధానం చేస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరిమలగిరి తహసీల్దార్ అశోక్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

### -చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి

**అల్వాల్, డిసెంబరు 11 ప్రభాతవార్త:**
మహనీయుల స్పూర్తితో సమాజ అభ్యుదయానికి ప్రతి ఒక్కరు పాటు పడాల్సిన అవసరం ఉందని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి పిలుపునిచ్చారు. హైదరాబాద్ అంబేద్కర్‌గా కొనియాడబడిన నిజాం ప్రభుత్వంలో విద్యామంత్రిగా పని చేసిన బిఎస్ వెంకటరావు 126 జయంతి వేడుకలు బుధవారం సాయంత్రం అల్వాల్‌లో జరిగిన నేపథ్యంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్ వెన్నెల గద్దర్, గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి సూర్యకిరణ్ ఇతరులు పెద్ద సంఖ్యలో జయంతి ఉత్సవాలులో పాలు పంచుకున్నారు. బిఎస్ వెంకటరావు విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం వివేక్ మాట్లాడుతూ నిజాం ప్రభుత్వంలో దళిత వర్గాలకు చెందిన వ్యక్తులు కీలక భూమిక నిర్వహించారని పేర్కొన్నారు. అణగారిన వర్గాలు అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు చేశారని తెలిపారు. పేద బలహీన వర్గాలు విద్య పరంగా ఉన్నత స్థాయికి తీసుకుని వెళ్ళే విషయంలో వెంకటరావు కీలక భూమిక వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ అంబేద్కర్ యువజన సంఘం నాయకుల సిఎల్ యాదగిరి, రావుల అంజయ్య, బిట్ల వెంకటేశం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జాతీయ సదస్సు

**అత్తాపూర్ డిసెంబరు11, ప్రభాతవార్త :** రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ప్లాంట్ పాథాలజీ అండ్ ప్లాంట్ ఇన్నోవేటివ్ అప్రోచెస్ ఇన్ ప్లాంట్ డిసీజ్ మేనేజ్ మెంట్ అంశంపై రేపటినుండి రెండు రోజుల పాటు జాతీయ సదస్సు జరగనుంది. దీన్ని ఇండియన్ ఫైటోపాథాలాజికల్ సొసైటీ (సెంట్రల్ జోన్), దక్కన్ సొసైటీ ఆఫ్ ప్లాంట్ పాథాలజీలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. రాజేంద్రనగర్ లోని జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఇది జరగనుంది. ఈ సదస్సుకి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి లు ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించినట్లు ఇండియన్ ఫైటోపాథాలాజికల్ సొసైటీ (సెంట్రల్ జోన్) ప్రెసిడెంట్ డాక్టర్ బి. విద్యాసాగర్ తెలిపారు. అలాగే ఈ సదస్సులో పిజెటిఎయు ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి. రాజి రెడ్డి, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మి, వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ కె. గోపాల్ లతోపాటు అనేకమంది శాస్త్రవేత్తలు, నిపుణు లు పాల్గొంటారని విద్యాసాగర్ తెలిపారు.

### వివిధ వ్యవసాయ ఉత్పత్తులు ప్రారంభం

సుగంధ ద్రవ్యాలు, ఆహార ధాన్యాలు, నూనె గింజలు, పప్పుధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులతో సహా వివిధ రకాల ఆహార ఉత్పత్తుల ఎగుమతిలో నిమగ్నమైన ఎన్‌హెచ్‌సి ఫుడ్స్ లిమిటెడ్ (బిఎస్ఈ 517554) యొక్క రూ. 47.42 కోట్ల రైట్ ఇష్యూ 5న తెరవబడింది. వచ్చిన రూపాయలను అవసరాలకు వినియోగించాలని భావిస్తోన్నట్లు వెల్లడించింది.

## గ్రంథాలయాలు అందుబాటులో వుండే విధంగా చర్యలు

### -రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్
### -నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన ఉపేందర్‌రెడ్డి



నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన ఉపేందర్‌రెడ్డిని సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి డిసెంబర్ 11, ప్రభాతవార్త :**
చదువు కొనే వారికోసం గ్రంథాలయాలు అందుబాటులో వుండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ రియాజ్ అన్నారు. బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఉపేందర్‌రెడ్డి పదవీ బాధ్యతలను స్వీకరించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ గ్రంథాలయాలకు తగిన వసతులు కల్పించడంలో తో పాటు సిబ్బంది సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార వికేంద్రీకరణకు ప్రాధాన్యత ఇస్తుందని, అలాగే అంకిత భావం తో క్రమశిక్షణ తో పనిచేసేవారికి గుర్తింపు ఇస్తుందని, ఇందుకు ఉదాహరణ ఉపేందర్‌రెడ్డిని గ్రంథాలయ చైర్మన్‌గా నియమించడమేనని, ఆయన మంచి కార్యకర్త అనీ అంటూ అందరం కలసి గ్రంథాలయ పునరుద్ధరణ ఉద్యమంగా చేపడతామని చెప్పారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకోవటానికి గ్రంథాలయాలు ఉపయోగ పడతాయని అన్నారు. అద్దె భవనాల్లో ఉన్న గ్రంథాలయాలకు సొంత భవంతులు నిర్మాణంతో పాటు వున్న గ్రంథాలయాలను ఆధునీకరించే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తానన్నారు. గ్రంథాలయ ఉద్యోగులు సమస్యలు పరిష్కారం లో చొరవ చూపుతామని హామీ ఇచ్చారు. ఎట్టి భేషజాలు లేకుండా సమన్వయం తో గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకురాలు ఉపేందర్ రెడ్డి కుమార్తె శిల్పా రెడ్డి మాట్లాడుతూ తమ తండ్రి విద్యకు ప్రాధాన్యత ఇస్తారని, మారుమూల జనగాం ప్రాంతం నుంచి వచ్చిన తాము హైదరాబాద్ లో పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని, తమ తండ్రి కి ఈ పదవి సేవా కార్యక్రమాలను సహకారి కాగలదన్నారు. గ్రంథాలయ కార్యదర్శి పద్మజ మాట్లాడుతూ నగర గ్రంథాలయ సంస్థ కు 82 శాఖ గ్రంథాలయాలున్నాయని, ఉద్యోగులు సమయ పాలన తెలుసుకొనే విధంగా యాప్ రూపొందించటం జరిగిందని తెలిపారు. 33 గ్రంథాలయాలు మరమత్తులు జరుగుతున్నాయని, 13 భవంతులు నిర్మాణంలో వున్నాయని అన్నారు. జనగాం కాంగ్రెస్ నాయకులు శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ తమ జిల్లాకి చెందిన ఉపేందర్‌రెడ్డికి చైర్మన్ కావటం జిల్లా ప్రజలకి గర్వంగా వుందన్నారు. గ్రంథాలయ ఉద్యోగులు సంఘం నాయకులు అయోధ్య మాట్లాడుతూ గ్రంథాలయాలో ఖాళీ గా వున్న పోస్టులకు నియామకాలు చేపట్టాలని, పదోన్నతులు కల్పించాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విధులను క్రమబద్ధీకరించాలని కోరారు. నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఉపేందర్‌రెడ్డి సతీమణి సుభాషిణి, తదితర కాంగ్రెస్ నాయకులు తో పాటు గ్రంథాలయ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కొక్కుల దేవేందర్, ఉద్యోగఉల సంఘం ప్రధాన కార్యదర్శి బొల్లం మహేందర్, ఉద్యోగులు అవినాష్, వెంకటేశ్వర్‌రెడ్డి, సుకేశ్, రామ్మోహన్, వెంకటేశ్ యాదవ్ తదితరులు కలిసి ఉపేందర్‌రెడ్డిని సత్కరించారు.

## ముగిసిన సబ్‌జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్



వివిధ విభాగాల్లో గెలుపొందిన విజేతలకు మెడల్స్, సర్టిఫికేట్లు అందజేసిన దృశ్యం

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:**
సబ్‌జూనియర్ బ్యాడ్మింటన్ ఓపెన్ చాంపియన్‌షిప్ -2024 హైదరాబాద్‌లోని గాడియం స్పోర్టోపియాలో ఘనంగా ముగిసింది. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, మేడ్చల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో దేశవ్యాప్తంగా 750 మంది పైచిలుకు క్రీడాకారులు అండర్ 11, అండర్ 13, అండర్ 15 వయో విభాగాల్లో సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో పోటీ పడ్డారు. ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన భారత వర్ధమాన షట్లర్ ఓర్లీన్స్ మాస్టర్స్-2023 విజేత ప్రియాన్షు రాజావత్ తన ఉత్తేజకరమైన ప్రసంగంతో యువ క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపాడు. పట్టుదల, క్రమశిక్షణ, అభిరుచి, సంకల్పంతోనే విజయాలు అందుకొని, తమ కలలను సాకారం చేసుకోగలరని సూచించాడు. గాడియం ఫౌండర్, డైరెక్టర్ కీర్తి రెడ్డి విజేతలను, టోర్నీలో పాల్గొన్న వారందరినీ అభినందించారు. క్రీడలు క్రమశిక్షణ, జట్టుకృషి, దృఢత్వాన్ని నేర్పుతాయని, సవాళ్లను ఎదుర్కొని ఉత్తమ లక్ష్యాలను సాధించేలా విద్యార్థులను ప్రోత్సహిస్తాయని అన్నారు. ఈ పోటీలు గాడియం స్కూల్ 10వ వార్షికోత్సవ వేడుకల్లో కీలక భాగం. గాడియం స్పోర్టోపియాలో ప్రపంచ స్థాయి సౌకర్యాలతో, పాఠశాల యువ క్రీడాకారులు వారు ఎంచుకున్న క్రీడలలో విజయం సాధించడానికి గొప్ప వేదికను అందిస్తుంది.

## డబుల్‌బెడ్‌రూం ఇళ్ల తాళాల పంపిణీలో రసాభాస

### -ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడలో బస్తీవాసుల ఆందోళన
### -తాళాలు ఇవ్వకుండా వెనుదిరిగిన అధికారులు



తమ వద్ద ఉన్న ఆధారాలు చూపుతున్న బస్తీవాసులు

**ముషీరాబాద్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** ముషీరాబాద్ నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్ లాల్ బహదూర్ శాస్త్రి నగర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల తాళాల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. బుధవారం ఉదయం డబుల్‌బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులకు తాళాలు ఇచ్చేందుకు అధికారులు రావటంతో అక్కడ కొందరు బస్తీవాసులు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో తమకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ అడ్డుకున్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఇక్కడ ఉంటున్న తమకు కాకుండా స్థానికేతరులకు ఇళ్లు కేటాయించి, తమకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు. తమకు న్యాయం చేసిన తరువాతనే తాళాలు ఇవ్వాలని ఆందోళన చేపట్టటంతో కాసేపు ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. సమాచారం అందుకున్న గాంధీనగర్ పోలీసులు అధికారులకు, సిబ్బందిని గాంధీనగర్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లటంతో పరిస్థితి సర్దుమణిగింది. ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు మొదటి సారి లిస్టు ప్రకటించినప్పుడు తమ పేర్లు ఉన్నాయని, ఫైనల్ లిస్టులో తమ పేర్లు లేవని కొందరు బస్తీవాసులు తమ వద్ద ఉన్న ఆధారాలు చూపించి, ఆందోళన వ్యక్తం చేశారు. తమకు కూడా ఇళ్లు కేటాయించి న్యాయం చేయాలని, లేనిపక్షం పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 66 మోసాలు చేసింది : రాంచందర్‌రావు



సమావేశంలో పాల్గొన్న రాంచందర్‌రావు

**సికింద్రాబాద్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ సమయంలో పార్లమెంట్‌లో సుష్మాస్వరాజ్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని మాజీ ఎమ్మెల్సీ బీజేపీ సీనియర్ నేత రాంచందర్ స్పష్టం చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు 6అబద్దాలు, 66 మోసాలు సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలో బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి అధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో రాంచందర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోనియా గాంధీ ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ వాళ్లు కేసీఆర్ తెచ్చాడని బీఆర్ఎస్ వాళ్లు చెప్పుకుంటున్నారని అన్నారు. కాని పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందడం కోసం సుష్మాస్వరాజ్ చేసిన పూర్తి మద్దతు వల్లనే తెలంగాణ సాకారమైందని అన్నారు. రెండుసార్లు బీఆర్ఎస్‌కు, ఒకసారి కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి ప్రజలు మోసపోయారని, మార్పు రావాలంటే ఈసారి ఎన్నికలు వచ్చినప్పుడు బీజేపీకి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 6 గ్యారెంటీల తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 66 మోసాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్‌గౌడ్, రవిప్రసాద్‌గౌడ్, నాగేశ్వర్‌రెడ్డి, కృష్ణమూర్తి, ప్రభుగుప్త, హరి, మేకలకీర్తి భాస్కర్‌గిరి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సిఎం కప్

### -టిపిసిసి సెక్రటరీ శంభుల శ్రీకాంత్‌గౌడ్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శంభుల శ్రీకాంత్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:**
క్రీడలను మండల స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు, తీసుకెళ్లే దిశగా క్రీడాకారులకు ప్రోత్సహించేందుకే ప్రభుత్వం సిఎం కప్ నిర్వహిస్తునందని టిపిసిసి సెక్రటరీ శంభుల శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. ఈమేరకు బుధవారం చీఫ్ మినిస్టర్ కప్ 2024 పేరిట అంబర్పేట్ మున్సిపల్ ప్లే గ్రౌండ్లో ప్రారంభమైన పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు, అంబర్పేట్ నియోజకవర్గ ఇన్చార్జ్ రోహిన్ రెడ్డి అంబర్పేట్ మున్సిపల్ గ్రౌండ్లో పాల్గొనే క్రీడాకారులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శంభుల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, మన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి క్రీడలను మండల స్థాయి నుండి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, మరియు జాతీయ స్థాయి వరకు, తీసుకెళ్లే దిశగా క్రీడాకారులకు ప్రోత్సాహాన్నిస్తూ ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మండల స్థాయిలో అంబర్పేట్ క్రీడాకారులు అందరు కూడా విజయాన్ని చేజిక్కించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని శ్రీకాంత్ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వీరా బాయ్, అంబర్పేట్ సిఐ అశోక్, అంబర్పేట్ కార్పొరేటర్ పి. విజయ్ కుమార్ గౌడ్, ఐ ఓ ఎస్ నిజాముద్దీన్, సునంద కోరి సీఎం కప్ ఇంచార్జ్ , ధనుంజయ్ గౌడ్ ,రజనీకాంత్ గౌడ్, వెంకటేశ్వరి కబ్బాడి కోచ్, విజయ్ వాలీబాల్ కోచ్ ,హనుమంతు ఫుట్బాల్ కోచ్ ,మణికాంత్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ సిటీ వైస్ ప్రెసిడెంట్, రాజ్ కిరణ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమావతిపేట్ వాసులకు దారి వదలాలి

### -దారి అడిగిన వారిన్ని అరెస్టు చేయడం సమంజసం కాదు
### -పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి
### -రహదారి సమస్యపై ఉపకులపతి సానూకులం



ఉపకులపతితో సమావేశం అనంతరం బయటకి వస్తున్న కార్తీక్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి

**అత్తాపూర్ డిసెంబరు11, ప్రభాతవార్త :** తమ గ్రామానికి దారి వదలమని కోరినవారిని అరెస్టు చేసి స్టేషన్‌లో పెట్టడం సరైంది కాదని బిఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డిలు మండిపడ్డారు. ప్రేమావతి పేట్ వాసులకు దారి వదలాలని వారు గత 40 సంవత్సరాలుగా ఈ దారి నుండి ప్రయాణాలు సాగిస్తున్నారని ఇప్పుడు మీరు మూసి వేస్తే ఎలా అన్ని వారు నిలదిశారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమావతి పేట్ గ్రామ దారులు అన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆనుకొని ఉన్నాయి. అందులో ముఖ్యంగా జై భీమ్ జై రామ్ సంఘం నుండి బంగారు పోచమ్మ దేవాలయానికి వెళ్లే దారి కోసం గతంలో ప్రహరీగోడ నిర్మించే సమయంలో గత వైస్ ఛాన్సలర్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేట్ తోకల శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తుల సమక్షంలో మాట్లాడి 16 ఫీట్ల దారిని వదలి ప్రహరీ గోడ నిర్మించడం జరిగింది. బుధవారం నూతన వైస్ ఛాన్సలర్ ఆ దారిని పోలీసుల సహాయంతో పూర్తిగా మూసివేయడంతో అడ్డుకోబోయిన జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షుడు గోల్కొండ రాజు కుమార్, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్య ,ఉపాధ్యక్షుడు ఉపేందర్‌లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిలు స్టేషన్ వచ్చి సిఐతో మాట్లాడి అరెస్టు అయిన వారిని విడిపించారు. అనంతరం వైస్ ఛాన్సలర్‌తో చర్చించారు .4 ఫీట్ల గేట్ ఏర్పాటు చేసి ప్రజలు నిత్యం మోటారు సైకిల్‌పై వెళ్లే లాగ, బోనాల పండుగకు దేవాలయానికి వెళ్లడానికి 10 ఫీట్ల గేట్ ఏర్పాటు చేయడం కోసం వీసిని ఒప్పించారు. ఆయన సానూకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమస్యని పరిష్కరించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిలకు ప్రేమావతి పేట్ బస్తీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లేష్ యాదవ్, సురేష్ ముదిరాజ్ ,మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి ,ధర్మారెడ్డి, అక్కెం రఘు యాదవ్, రాము యాదవ్‌లకు రాజేంద్రనగర్ సర్కిల్‌కు చెందిన వివిధ పార్టీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విగ్రహాల మీద కాదు.. విద్యార్థులపై శ్రద్ధ చూపండి

### టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

**ముషీరాబాద్, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వానికి విగ్రహాల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థులపై ఉండటం లేదని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. బుధవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయి ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారని, అనేక మంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపివేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి, ఫీ రియంబర్స్ మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విగ్రహాల మీద కాకుండా విద్యార్థులపై శ్రద్ధ చూపాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.
జి.యాదగిరి రావు మృతికి సంతాపం: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టీడీపీ తెలంగాణ ఎస్సీ సెల్ కమిటీ సభ్యులు జి.యాదగిరి రావు హఠాన్మరణం పట్ల టీడీపీ తెలుగుదేశం నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ యాదగిరి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు.

## పశు వైద్య కళాశాల భవన నిర్మాణాలకు ఒప్పందం



**అత్తాపూర్ డిసెంబరు11, ప్రభాతవార్త :**
కోడంగల్ లో పశు వైద్య కళాశాల భవన నిర్మాణాలకు ఒప్పందం పీవీ నరసింహ రావు పశు వైద్య విశ్వ విద్యాలయమ పరిధిలో కోడంగల్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పశు వైద్య కళాశాల భవనాల నిర్మాణానికి విశ్వ విద్యాలయము, రోడ్లు భవనాల శాఖ తో ఒప్పందం కుదుర్చుకున్నది. బుధవారం బీ ఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయంలో పశువైద్య శాఖా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కార్యాలయంలో ఈ ఒప్పంద కార్యక్రమం జరిగింది. కళాశాల ముఖ్య భవనం, పశు వైద్యశాల, బాలికల మరియు బాలుర వసతి గృహం తదితర భవనాలు సుమారు 38 ఎకరాల విస్తీర్ణంలో 171 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మింపబడుతాయని పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు విశ్వవిద్యాలయ ఉప కులపతి సబ్యసాచి ఘోష్ తెలిపినారు. ఈ పశువైద్య కళాశాల ఏర్పాటు తో కోడంగల్ ప్రాంతంలో పశుగణ అభివృద్ధి జరిగి, రైతుల ఆర్థిక అభివృద్ధికి మరియు ప్రాంత అభివృద్ధి తోడ్పడుతందని సబ్యసాచి ఘోష్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్, శరత్ చంద్ర, ఎస్టేట్ ఆఫీసర్ ప్రొఫెసర్. చిన్ని ప్రీతం, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజినీర్ (భవనాలు) బీ, రాజేశ్వర్ రెడ్డి ఎస్ఈ వసంత నాయక్ పాల్గొన్నారు

## పిఆర్సీ,డిఎల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### -17న జరిగే ధర్మాగ్రహ దీక్ష వాల్‌పోస్టర్ ఆవిష్కరణ




**అత్తాపూర్ డిసెంబరు11, ప్రభాతవార్త :**
ప్రభుత్వం, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పీఆర్సీ,డిఎల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) రాష్ట్ర అధ్యక్షులు కె.హన్మంతరావుగారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిపియుఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 17 న ఇందిరాపార్క్, వద్ద ధర్మాగ్రహ దీక్ష చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు మంగళవారం రాజేంద్రనగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మాగ్రహ దీక్షకు సంబంధించిన వాల్ పోస్టర్లను టిపియుఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కోట్ల కాశీరావు, రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణతో కలిసి సంఘం సభ్యులు ఆవిష్కరించారుకార్యక్రమంలో మండల టిపియుఎస్‌సభ్యులు శివ, విజయ్, విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

## 15 నుంచి పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరిస్తున్న గీతాకరన్, సుయోదన్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:**
గీతాంజలి పాఠశాల 40 వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఈ నెల 15న పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా ప్రారంభించనున్నట్లు గీతాంజలి పాఠశాలల వ్యవస్థాపకురాలు గీతా కరన్ తెలిపారు. ఈ నేపథ్యంలో సంవత్సరం పాటు పాఠశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ వేడుకలు నిర్వహించనునట్లు వెల్లడించారు. గీతాంజలి పాఠశాల ప్రారంభమై 40 వసంతాలు పూర్తయిన సందర్భంగా జరగబోయే వేడుకలకు సంబంధించి పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈనెల 15న పూర్వ విద్యార్థులతో కలిసి సంవత్సరం పాటు నిర్వహించబోయే వివిధ కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. గీతాంజలి పాఠశాలలో చదివిన ప్రతి ఒక్క విద్యార్థి ఈ వేడుకలలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘ సలహాదారు సుయోదన్ మాట్లాడుతూ సంవత్సరం పాటు దశల వారిగా సాంస్కృతిక, క్రీడా, నెట్వర్క్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 15 జరగబోయే కార్యక్రమంలో పూర్వ అధ్యాపకులను సైతం సత్కరించనున్నట్లు తెలిపారు. సుమారు 400 మంది పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరు అవుతారని పేర్కొన్నారు.



నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన తలారి ప్రేమ్ కుమార్, ఎర్రుల కుమార్‌లను డా. ఆర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొడుగు సంజీవ, పత్యార నర్సింహులు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానిస్తున్న దృశ్యం



నారాయణ గూడ మెల్కొటే పార్కులో జడల మైసమ్మ పూజ కార్యక్రమంలో పాల్గొన్న రవీందర్, భూషన్ రావు, వెంకటేశ్వర్ రెడ్డి, రామ్ రెడ్డి, అశోక్ పవార్, తదితరులు

## నటుడు మోహన్ బాబుపై పరిగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**పరిగి డిసెంబర్ 11 ప్రభాతవార్త :** జర్నలిస్ట్ పై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబుపై చర్యలు తీసుకోవాలని పరిగి నియోజకవర్గ జర్నలిస్టులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.. కవరేజ్ కు వెళ్ళిన జర్నలిస్ట్ పై దాడి చేసిన మోహన్ బాబు వెంటనే జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణలు తెలపాలని డిమాండ్ చేస్తూ పరిగి బస్టాండ్ ముందు బైఠాయించి జర్నలిస్టులు నిరసన చేపట్టారు. జర్నలిస్ట్ పై నటుడు మోహన్ బాబు దాడి చేయడాన్ని ఖండిస్తూ, మోహన్ బాబు పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ, మోహన్ బాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

### ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

**చౌడపూర్ డిసెంబర్ 11 ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన గాలి యాదగిరి అనే యువకుడు ఊరి చివర చింత చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు.. వివరాల్లోకి వెళితే వీరాపూర్ గ్రామానికి చెందిన కృష్ణయ్య, లక్ష్మమ్మ కుమారుడైన యాదగిరి ఊర్లోనే కూలీ చేస్తూ, ఆవులను మేపేవాడు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంట్లో నుండి వెళ్లిపోయాడని, ఇంటి ఆవరణనుండి బయటికి వెళ్లి చూడగా లక్ష్మమ్మకు చెట్టుకు ఉరి వేసుకుని వేలాడుతూ తన కొడుకు కనిపించాడని, తన కుమారుని మృతిపై అనుమానాలు ఉన్నాయని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని మండల ఎస్సై అన్వేష్ రెడ్డి తెలిపారు.

# “కల్లు”తెరవండి సారూ..!

- -ఇష్టారాజ్యంగా కల్లు దుకాణాల నిర్వహణ
- -అడ్డగోలుగా అల్ఫాజోలం, క్లోరోఫాం, డైజోఫాం వినియోగం
- -ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి నగరానికి సరఫరా
- -“మామూళ్లు”గా తీసుకుంటున్న ఎక్సైజ్ అధికారులు



**హైదాబాద్,మే డిసెంబరు 11,ప్రభాతవార్త:** రోజంతా కష్టపడి అలసటను తీర్చుకునేందుకు అలవాటు చేసుకున్న కల్లు పూర్తిగా కల్తీమయంగా మారి పోవడంతో అమాయక ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. పేద ప్రజల అలవాటును ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నారు. చౌకగా దొరికే కల్లును సేవించే వారంతా పేద,మధ్య తరగతి వారే కావడంతో భయంకర వ్యాధుల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుని ఎన్నోకుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు అనేకం. ఏదో మారుమూల ప్రాంతాల్లో తయారయ్యే గుడుంబాపై అతి ఉత్సాహం చూపుతూ మద్యం అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించిన ఎక్సైజ్ అధికారులు కళ్ల ముందే కనిపిస్తున్న కల్తీకల్లుపై ఎందుకు కఠినంగా వ్యవహరించడం లేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కల్తీకల్లు అని తెలిసినా అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కల్లుగీత సహకార సంఘాల సభ్యులను మధ్య పెట్టి కాంట్రాక్ట్ తీసుకున్న వారే ఈకల్తీ కల్లును తయారుచేస్తున్నట్లు సమాచారం. కల్లుగీత వృత్తిని నమ్ముకుని జీవనం గడుపుతున్న గౌడ కుటుంబాలకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ప్రభుత్వం నగరంలోని 43 కల్లుగీత సహకార సంఘాల ద్వారా 103 కల్లు కాంపౌండ్‌లకు అనుమతినిచ్చింది. కానీ గతంలో మాదిరిగానే కొందరు కాంట్రాక్టర్లు కల్లుగీత సంఘాల్లోని సాధారణ సభ్యులను మధ్యపెట్టి పెత్తనం చెలాయిస్తూ ఈకల్తీకల్లు విక్రయాలకు పాల్పడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. కల్లును పెద్దపెద్ద డ్రమ్ముల్లో క్లోరోఫాం,డైజోఫాం,ఆల్ఫాజోలం వంటి మత్తుపదార్థాలను పెద్దమొత్తంలో కలుపుతూ కల్లుతయారీలో రసాయన పదార్థాలను వాడుతున్నా అధికారులకు పట్టింపే లేకుండా పోతుంది.

**మొక్కుబడిగా శాంపిల్స్ సేకరణ..**

నేతల ఒత్తిడితో నామమాత్రంగానే శాంపిల్స్ తీసుకుంటూ ఆతర్వాత తారుమారు చేస్తూ రిపోర్టులను ఇస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు ముందస్తు సమాచారం ఇస్తూ షాం



పిల్స్‌కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాల నుండి వచ్చే కల్లు కొంతైతే...దానికి తోడు రసాయానాలతో కూడిన కల్తీకల్లును వేలలీటర్లు అమ్మకాలు జరపడంపై పలుఅనుమానాలు తలెత్తుతున్నాయి.ఎలాంటి సంఘటన జరగకముందే ఎక్సైజ్ అధికారులు స్పందించి తగుచర్యలు చేపట్టి కల్తీ కల్లును అరికట్టాలని నగరవాసులు కోరుతున్నారు.

**రూ. 45 లక్షల అల్ఫాజోలం పట్టివేత..**

**ముగ్గురు అరెస్ట్. 4.330 కేజీల ఆల్ఫా జోలం స్వాధీనం**

మహారాష్ట్ర నుంచి తెలంగాణలోకి ఆల్ఫా జోలం వస్తుందని పక్క సమాచారం మేరకు ఎస్టిఎఫ్ ప్రదీప్ రావు మరో ఎస్టిఎఫ్ ఇంచార్జ్ డిఎస్పి తులా శ్రీనివాస్ రావు బృందాలు కలిసి బోధన్ వరి రోడ్డులో రూ. 45 లక్షల విలువ చేసే పదార్థాన్ని పట్టుకున్నారు. మహారాష్ట్ర నుంచి వస్తున్న కారును నిలిపివేసి తనిఖీలు నిర్వహించగా కారులో 4.330 కిలోల ఆల్ఫా జోలం పట్టుబడింది. కారులో ఉన్నటువంటి లోకూరి నరసింహులు నవీన్ యాదగిరి లను అరెస్టు చేశారు. ఇదే లేకూరి నరసింహులు గతంలో అతని ఇంట్లో 25 కిలోల ఆల్ఫా జోలంను నార్కోటిక్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో జైలుకు వెళ్లి వచ్చినటువంటి నరసింహులు తిరిగి మళ్ళీ అల్ఫాజలం అక్రమ రవాణాకు పాల్పడుతున్నాడు. ఈఅల్ఫాజోలంను తెలంగాలోని మెదక్, సంగారెడ్డి, హైదరాదాబాద్ ప్రాంతాల్లోని కల్లుకంపౌండ్‌లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం.

## అన్నదాత అభ్యున్నతికి అగ్రపీఠం వేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి : ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

**నార్సింగి, డిసెంబర్ 11 ప్రభావార్త :** తెలంగాణలో అన్నదాతల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి అగ్రపీఠం వేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సంద ర్భంగా ఛైర్మన్ గా కోట వేణు కుమార్ గౌడ్, వైస్ ఛైర్మన్ గా క్యాతం దశరథ్ యాదవ్ లతో పాటు డైరెక్టర్ లు ప్రమాణం చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలుగా విచ్చేసిన పొన్నం ప్రభాకర్, ప్రకాశ్ గౌడ్ లు మాట్లాడుతూ... ఎన్ని కల వేళ అన్నదాతలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చామని తెలిపారు. దేశంలో రైతులకు ఏకకాలంలో రూ.రెండు లక్షల ఋణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాం గ్రెస్ ప్రభుత్వమన్నారు. వచ్చే సంక్రాంతి తరువాత రైతు భరోసా డబ్బులు కూడా రైతుల అకౌంట్ లలో జమ చేస్తామని చెప్పారు. వ్యవసాయంతో పాటు పాడిపరిశ్రమకు కూ డా సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఆది నుండి అణగారిన వర్గాలకు, అన్నదాతలకు అండగా ఉంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వాలే అని వివరించారు. నూతన పాలకవ ర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూత న ఛైర్మన్ కోట వేణుగౌడ్ మాట్లాడుతూ నాకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రులు, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ లకు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా మోశానని, పని చేసే వారికి పార్టీ తప్పకుండా గుర్తింపు ఇస్తుందన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణ పనులు పరిశీలన

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 11, ప్రభాతవార్త** 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉష ముళ్ళపూడి రోడ్డు లోని ఇండియన్ బ్యాంక్ నుండి ఎల్లమ్మ చెరువు అలుగు వరకు రూ.2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న వరద నీటి కాల్వ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి. ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన వరద నీటి కాల్వ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. గత అనుభ వాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతలలోని నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజల కు ఇబ్బంది కల్గకుండా సన్నద్ధం కావాలని అన్నారు.

# పెద్దచెరువును పూర్తిస్థాయిలో సర్వేచేస్తాం

- -హైడ్రా కమిషనర్ రంగనాథ్
- - కుంట్లూర్‌లో హైడ్రా సర్వే పరిశీలన
- -చెరువు మధ్యలో రోడ్డు వేస్తుండడంపై అసహనం



వివరాలు సేకరిస్తున్న కమిషనర్ రంగనాథ్

**హయత్‌నగర్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి కుంట్లూర్ గ్రామంలోని పెద్దచెరువు సర్వేపనులను బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిలో రోడ్డును వేస్తున్నారని కుంట్లూర్‌కు చెందిన కళ్లెం వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలు ఫిర్యాదు చేయగా... చెరువును సర్వేచేయాలని కమిషనర్ ఆదేశించిన విషయం తెలిసిందే. మంగళవారం ప్రారంభమయిన సర్వే బుధవారం సైతం కొనసాగింది. కిందిస్థాయి అధికారులు ఇచ్చిన ప్రాథమిక నివేదికతో కమిషనర్ స్వయంగా కుంట్లూర్‌లోని పెద్దచెరువు పరిశీలించి అధికారుల ద్వారా వివరాలను సేకరించారు. చెరువును పూర్తిస్థాయిలో సర్వేచేయాలని సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం చెరువులో వేసిన రోడ్డును తొలగించాలని సూచించారు. రికార్డుల ప్రకారం చెరువు మధ్యలోంచి నక్షరోడ్డు ఉందని పట్టాదారులు తెలుపగా... చెరువు నిండినపుడు రోడ్డుకూడా చెరువులో మునిగిపోతుందని, నీరు లేనపుడు రోడ్డును వాడుకోవాలన్నారు. సర్వే పూర్తయిన తరువాత సమీప రైతులు, కాలనీల సౌకర్యార్థం చెరువు ఎఫ్‌టిఎల్, పట్టాభూములకు సరిహద్దుల నుంచి అవసరమైన మేర రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. సర్వే పనులను అడ్డుకోవద్దని హెచ్చరించారు.

**మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం...**

చెరువు ఎఫ్‌టిఎల్‌లో 40 అడుగుల మేర రోడ్డును వేయడానికి మున్సిపాలిటీ నిధులను కేటాయించిన విషయమై మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువులో రోడ్డు వేయడానికి నిధులను కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ సమాధానమిస్తూ... రోడ్డు ఏర్పాటుకు కౌన్సిల్ తీర్మాణం చేసిందని, అయినప్పటికీ తాము ఎస్టిమేట్ చేయలేదని, టెండర్ పిలువలేదున్నారు. మరి రోడ్డు ఎవరు వేశారని కమిషనర్ నిలదీయగా థర్డ్‌పార్టీ వేసినట్లు రవీందర్‌రెడ్డి తెలిపారు. కౌన్సిల్ తీర్మాణం సైతం ఇష్టం వచ్చినట్లు చేయడానికి లేదని, థర్డ్‌పార్టీ రోడ్డు వేస్తుంటే మీరెందుకు ఆపలేదన్నారు.

రోడ్డు ఎవరేసారు... ఒకేసారి గాల్లోంచి పడిందా థర్డ్‌పార్టీపై కేసు పెట్టిలోపలికి తోయాల్సిందన్నారు.

# కంచెలు లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లతో ఇబ్బందులు





పాతబస్తీలోని వస్త్రాల మార్కెట్లలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలు లేని దృశ్యం

**చార్మినార్, డిసెంబరు 11 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలోని రికాబ్‌గంజ్, ఘాన్సీ బజార్‌లోని వస్త్రాల మార్కెట్లు నిత్యం కొనుగోలుదారులతో రద్దీగా ఉంటాయి.వస్త్రాల మార్కెట్లలో వందలాది బట్టల షాపులు ఉన్నాయి. తెలంగాణలోని పలు ప్రాంతాలు నుంచి మహిళలు ఈ మార్కెట్లలో వస్త్రాలు ఖరీదు చేయటానికి వస్తుంటారు.కాగా రికాబ్‌గంజ్‌లో ఉన్న విత్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయమని ది హైదరాబాద్ కట్ ఫీస్ క్లాథ్ మర్చంట్స్ అసోసియేషన్‌ప్రతి నిధులు పలు మార్లు విద్యుత్ అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేకపోయింది.విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న స్థలం చాలా చిన్నది.విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రక్క నుంచే ప్రజలు నడిచి వెళతుంటారు.రహదారి వెడల్పు చాలా తక్కువ.ట్రాన్స్ ఫార్మర్ ప్రక్క నుంచి నడిచి వెళ్లే సమయంలో వస్త్రాలు ఖరీదు చేయటానికి వస్తున్న మహిళలు,పాద చారులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.రాత్రి వేళలో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు.విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు దగ్గరలో బట్టలు షాపులు ఉన్నాయి. ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.వర్షం కురిసే సమయంలో ట్రాన్స్ ఫార్మర్ నుంచి నిప్పులు పడుతున్నాయని స్థానిక వ్యాపారులు తెలిపారు.ప్రతీ నెల విద్యుత్ బిల్లులు సక్రమంగా చెల్లించినప్పటికి అధికారులు మాత్రం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయటం లేదని వ్యాపారులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఘాన్సీ బజార్‌లోని శ్రీ హనుమాన్ మందిరం ప్రక్కన రహదారి ఆనుకుని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉంది.ప్రతీ రోజు వేలాది వాహనాలు రహదారి వెంబడి వెళుతుంటాయి. ఇక్కడ రహదారి వెడల్పు తక్కువగా ఉన్నందున వాహనాల వల్ల రోడ్డు రద్దీగా ఉంటుంది.విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన విద్యుత్ వైర్లు రహదారిని ఆనుకుని ఉన్నాయి.ప్రజలు ఈ రోడ్డు వెంబడి ప్రయాణం చేయాలంటేనే సందేహిస్తున్నారు.మరో వైపు వస్త్రాలు ఖరీదు చేయటానికి వచ్చే పాతబస్తీకి చెందిన మహిళలు ఘాన్సీ బజార్‌లోని ఈ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రక్క నుంచి వెళ్తున్న సమయంలో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాతబస్తీలోని వస్త్రాల మార్కెట్లలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట

**-పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపి**



విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ తదితరులు

**కంటోన్మెంట్, డిసెంబర్ 10 ప్రభాతవార్తః** సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండువుగా సాగింది. ప్రతిష్ట కార్యక్రమానికి దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌లు హాజరై ప్రత్యేక పూజలు జరిపారు. మంత్రలు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మంత్రి కొండా సురేఖ ఆలయం వద్ద మహిళలకు చీరలను పంపినీ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని అమ్మవారికి దేవాలయాన్ని ప్రభుత్వ ఖర్చుతో పున:నిర్మాణంతో పాటు విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చూసుకుంటూ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేయడం సంతోషంగా ఉందన్నారు. దేవాలయాల పరిరక్షణకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొంతమంది రాజకీయ లబ్ధికోసం మత విద్వేషాలను రెచ్చగొట్టడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీలత, మోండామార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక,కోట నీలిమ పాల్గొన్నారు.

## ప్రజల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

**-తలసాని శ్రీనివాస్ యాదవ్**



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్, డిసెంబర్ 10 ప్రభాతవార్తః** ప్రజల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుదవారం సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని శ్రీముత్యాలమ్మ ఆలంయలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రశాంతంగా ఉండే సికింద్రాబాద్ ప్రాంతంలోని అమ్మవారి ఆలయంలో విగ్రహ ధ్వంసం ఘటన దురదృష్టకరమన్నారు. ఘటన జరిగిన సమయంలో ఐదారు రోజులు ఈ ప్రాంతం మొత్తం భయానక పరిస్థితులు ఉండేవని అన్నారు. నూతన విగ్రహ ప్రతిష్ట కోసం తాను చర్యలు చేపట్టగా, అదే సమయంలో ప్రభుత్వం దేవాదాయశాఖ అధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కోసం ముందుకు వచ్చిందని తెలిపారు. దోషులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకులరూపా, హరికృష్ణ, తలసాని స్కై లాబ్ యాదవ్, నాగులు, మహేష్ యాదవ్, అత్తిలి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి



కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి,డిసెంబరు 11 ప్రభాతవార్త :** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భవానీ నగర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు పనులను బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి, మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి పర్యవేక్షించారు.బస్తీలోని త్రాగు నీటి సమస్యపై కూడ ఆయన అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు నిర్ణిత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సురేష్ ముదిరాజ్, రఘు ముదిరాజ్, లక్ష్మణ్, మోహన్,డివిజన్ బిజెపి అధ్యకులు అడికె జనార్ధన్, బబ్లూ,టి.చిన్నపాండు యాదవ్, అమర్,శ్రీ కాంత్ రెడ్డి,శంకర్ రెడ్డి,ఎఇ నరసింహ మూర్తి,వాటర్ వర్క్స్ మేనేజర్ సాధిక్‌లు పాల్గొన్నారు.

## నార్సింగిలో ఫుట్ పాత్ కబ్జాలు తొలగింపు

**-ఫుట్ పాత్‌లను ఆక్రమిస్తే జైలుకు పంపుతాం : కమిషనర్**



నార్సింగి మున్సిపల్ పరిధిలోని రేడియల్ రోడ్డు ఫుట్ పాత్ పై వెలిసిన నిర్మాణాలను తొలగిస్తున్న అధికారుల దృశ్యం.

**నార్సింగి, డిసెంబర్ 11 ప్రభాతవార్త** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రేడియోల్ రోడ్డు ఫుట్ పాత్ పై అక్రమ నిర్మాణాలు చేపడితే జైలుకు పంపిస్తామని కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నార్సింగి మున్సిపల్లోని రాయల్ ఫంక్షన్ హాల్ నుంచి గండిపేట చౌరస్తా వరకు రోడ్డు కు ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ పై అక్రమంగా వెలిసిన 35. డబ్బాలు, షెడ్లు మున్సిపల్, ట్రాఫిక్ అధికారులు జేసీబీలతో తొలగించారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌లు ప్రదీప్, నిరంజన్ రెడ్డి లు మాట్లాడుతూ... ఫుట్ పాత్ ఆక్రమణలతో కుదించుకు పోయి నిత్యం ట్రాఫిక్ జాం అవుతుందన్నారు. ఇక నుంచి ఫుట్పాత్ ఆక్ర మణకు పాల్పడితే చట్ట పరిధిలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వ్యాపార సనుదాయాల ముందున్న రోడ్డు పై వాహనాలు నిలిపితే నోపార్కింగ్ పేరుతో పెద్ద ఎత్తున చలానాలు వేసరతామని హెచ్చ రించారు. వాహనదారులంతా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఓవర్ లోడ్, స్పీడ్ తో వాహనాలు నడిప వద్దని, సీటు బెల్టులు, హెల్మెట్‌లు పెట్టకుండా వాహనాలు బడుపాలని సూచించారు. ఫుట్పాత్‌లు ఉన్నది పాదచారులు నడిచేందుకని, వ్యాపారాలు చేసేందుకు కాదని సూచించారు. ఈ సందర్భంగా ఎలాంటి గొడవలు జరుగకుండా భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# ప్రయాణికులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు పెంచాలి

**-బస్ భవన్ వద్ద సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ధర్నా**




బుధవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ బస్ భవన్ వద్ద సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ధర్నా నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, డిసెంబరు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది. దీనికి పూర్తిగా హర్షం వ్యక్తం చేస్తున్నాము. అయితే అదే సందర్భంలో పాత బస్సులలో 3000 బస్సులను తొలగించారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి నిరసనగా ప్రయాణికులకు అనుగుణంగా బస్సులు పెంచాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని బస్ భవన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు కే.రమా, చిన్న చంద్రన్న, చంద్ర అరుణ, ఎస్ ఎల్ పద్మ, ఆవుల అశోక్, సి.వైపుల్లయ్య, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం హన్మేష్, టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం, పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు స్వరూప, పివైఎల్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అజయ్, కె ఎస్ ప్రదీప్, పి డి ఎస్ యు అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, ఆజాద్ తదితరులు మాట్లాడారు. ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ ఉచిత ప్రయాణం బడుగు బలహీన వర్గాలకు మంచిదే కానీ బస్సుల సంఖ్యను కుదించడం కొత్తవి మంజూరి చేయకపోవడం సరికాదన్నారు. ఉచిత ప్రయాణం వల్ల కొంత రద్దీ పెరిగింది కానీ దాంతో స్త్రీ పురుషుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నదని అన్నారు. స్త్రీలు ఉచితంగా ప్రయాణిస్తున్నట్లు పురుషులు డబ్బులతో ప్రయాణిస్తున్నట్లు దెప్పిపోవడం ఏహ్యాభావంతో చూడటం జరుగుతుందన్నారు. సీట్లు దొరకకపోవడం వల్ల మహిళలు కొట్టుకున్న దృశ్యాలు కనబడుతున్నాయి. మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం బస్సులను ఏర్పాటు చేయడమే మరిచిందన్నారు. దీనితో ప్రభుత్వాన్ని విమర్శించాల్సిన ప్రయాణికులు మహిళలపై ఎక్కు పెడుతున్నారు. ఇది సరైనది కాదు అదే సందర్భంలో కండక్టర్లు కూడా మహిళలను ఉచితంగా తీసుకుపోతున్నట్లు ఈసడించుకుంటున్నారు. కార్పొరేషన్లకు డబ్బులను ప్రభుత్వం చెల్లిస్తున్నందున కండక్టర్లు అలా మాట్లాడటం సరికాదన్నారు. సిబ్బంది తక్కువగా ఉండడంవల్ల కండక్టర్ డ్రైవర్ల పై ఒత్తిడి పెరిగిందన్నారు. ఉచిత ప్రయాణం వల్ల ఆర్టీసీ ఆక్యుపెన్సి పెరిగిందన్నారు. సిబ్బందిని కూడా నియమించాలని డిమాండ్ చేశారు. ప్రయాణికులకు అనుగుణంగా ఎక్స్‌ప్రెస్ సర్వీసులను పెంచడంతో పాటు రద్దయిన బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని, అన్ని గ్రామాలకు బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి. బస్సు ప్రాంగణాలలో టాయిలెట్స్ మెయింటెన్ లేదు ఉచితం తర్వాత నిరక్ష్యంతో కూడుకున్నది, సరిచేయాలని, బస్టాండ్లలో వస్తువులను అధిక ధరలకు విక్రయించడాన్ని నియంత్రించాలి. ఉచిత బస్సు ద్వారా నష్టపోయిన ఆటో మోటార్ డ్రైవర్స్‌కి ఆర్టీసీ ఉద్యోగాలలో అవకాశం కల్పించాలి, ఉచిత ప్రయాణం వల్ల ఆర్టీసీ ఆక్యుపెన్సి పెరిగిన దాన్ని గుర్తించాలన్నారు, లేనిచో కార్పొరేషన్ ప్రైవేట్ బాట పట్టేది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రద్దు చేసిన పాత బస్సులను పునరుద్ధరించాలని, ప్రయాణికులకు అనుగుణంగా బస్సులను కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్‌కు వినతి పత్రం సమర్పించారు. తమ పరిధిలో అయిన సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శిరోమణి, ప్రవీణ్ ,వెంకటేష్, రాజన్న, వరలక్ష్మి, రవి ,కృష్ణ ,ముంజంపల్లి వీరన్న ,లింగన్ గౌడ్ ,లక్ష్మీబాయి ,ఝాన్సీ పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**కంటోన్మెంట్, డిసెంబర్ 10 ప్రభాతవార్తః** గ్రేటర్ హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా షాపులు ఏర్పాటు చేస్తే సహించేది లేదని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. హైదరాబాద్ కమిసనర్ సీవీ ఆనంద్ ఆదేశాలతో హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ కమిషనర్ పి.విశ్వప్రసాద్ సూచనల మేరకు ట్రాఫిక్ డీసీపీ బికే రాహుల్ హెగ్డె ఆదేశాలతో ఉత్తరమండలం ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజ్ పర్యవేక్షణలో బుదవారం తిరుమలగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు, తిరుమలగిరి ఇన్‌స్పెక్టర్ దేవేందర్ ఆధ్వర్యంలో లాల్‌బజార్ నుంచి తిరుమలగిరి ఫుట్‌బాల్ గ్రౌండ్ వరకు ప్రధాన రహదారిపై వెలసిన అక్రమ వ్యాపార దుకాణాలను కంటోన్మెంట్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు జేసీబీ సహయంతో తొలగించారు. ఈ సందర్భంగా రాహుల్ హెగ్డె మాట్లాడుతూ రోడ్ల వెంబడి అక్రమ వ్యాపార దుకాణాల వల్ల వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని, వాటివల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. అందుకని వాటిని తొలగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పోతుల శ్రీధర్, శ్రీకాంత్, కృష్ణ, కంటోన్మెంట్ అధికారులు రాజేశ్వర్‌రావు, అమిత్‌కుమార్, చిరంజీవి, నరేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వ్యాపారాలను తొలగిస్తున్న అధికారులు

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

**మర్కుక్, డిసెంబరు 11 (ప్రభాతవార్త):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రం మర్కుక్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో సిఎం కప్ మండలస్థాయి క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సిఎం కప్ క్రీడలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపిడిఓ అఫ్జలొద్దీన్, ఎంఈఓ వెంకట్రాములు ఆధ్వర్యంలో క్రీడల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వాలీబాల్ విన్నర్‌గా మర్కుక్ జట్టు, రన్నర్‌గా శివారు వెంకటాపూర్ జట్టు, కబడ్డీ విన్నర్‌గా పాములపర్తి, రన్నర్‌గా కాశిరెడ్డిపల్లి, ఖోఖో విన్నర్ గా యూసుఫ్‌ఖాన్‌పల్లి, రన్నర్‌గా భవానందపూర్ జట్లు గెలుపొందాయి. గెలుపొందిన క్రీడాకారులకు మాజీ ఎంపిటిసి కృష్ణ సహకారంతో బహుమతు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు వెంకటేశం, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్, జితేందర్‌రెడ్డి, ఉపాధ్యా యుడు మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిహెచ్‌ఈఎల్‌లో ఎన్‌డిఆర్‌ఎఫ్ మాక్ డ్రిల్



బిహెచ్ఈఎల్‌లో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న ఎన్‌డిఆర్‌ఎఫ్

**రామచంద్రాపురం, డిసెంబరు 11, ప్రభాతవార్త:** బిహెచ్‌ఈఎల్ అడ్మినిస్ట్రేటివ్ భవనంలో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్ఆర్‌డిఎఫ్) ద్వారా బుధవారం ఎన్ఆర్‌డిఎఫ్, బిహెచ్‌ఈఎల్, సిఐఎస్ఆర్, బిడిఎల్ భానూర్, తెలంగాణ రాష్ట్ర పటాన్‌చెరు ఫైర్ సర్వీసెస్, యూనిట్ హెచ్ఆర్ యూనిట్ హెచ్ఎస్ఈ (ఆరోగ్య భద్రత, పర్యావరణ) విభాగాలు సంయుక్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపాలు, భవనాలు కూలిపోవడం సిబ్బంది చిక్కుకోవడం లాంటి విపత్తుల సమయంలో ఆకస్మిక పరిస్థితులు, రెస్క్యూ ఆపరేషన్లు, సిబ్బందిని సురక్షితంగా తరలించడంపై ఈడ్రిల్ అవగాహన కల్పించింది. మాక్‌డ్రిల్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ వర్క్‌ఫోర్స్‌లో అత్యవసర సంసిద్ధతను మెరుగుపరిచిందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెబి రాజు, హెచ్‌పిఈపి ఎస్.విజయసాగర్, ఫ్యాక్టరీ మేనేజర్ వి.శ్రీనివాస్‌రావు, డిఆర్ఓ కె.అరవింద్ కుమార్, హెడ్ మంజీత్ కుమార్‌లు తెలిపారు. రామచంద్రాపురం పోలీసులు, బిహెచ్‌ఈఎల్ అంబులెన్స్ సర్వీసెస్, ఎల్‌డబ్ల్యుసి టైపిస్టులు, కాంట్రాక్ట్ కార్మికులు మాక్‌డ్రిల్‌లో పాల్గొన్నారు. రెస్క్యూ కార్యకలాపాలు, సురక్షిత తరలింపు కార్యకలాపాలతో పాటు బాధితుల శోధన, డాగ్ స్క్వాడ్, టెర్రస్ నుంచి బాధితులను రక్షించడం లాంటివి ప్రదర్శించారు. అసిస్టెంట్ కమాండెంట్ దామోదర్ సింగ్ నేతృత్వంలోని ఎన్ఆర్‌డిఎఫ్ సిబ్బంది మాక్‌డ్రిల్‌ను డైరెక్టర్ కెబి రాజు అభినందించారు.

## క్రీడాపోటీల్లో విజేతలు వీరే

**కంది, డిసెంబరు 11, ప్రభాతవార్త:** మండలస్థాయి సిఎం కప్ క్రీడాపోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి. అండర్ 18 విభాగంలో కొనసాగిన వాలీబాల్ పోటీల్లో చేరియాల మొదటి స్థానాన్ని, కంది పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతులను కైవసం చేసుకున్నారు. బాలికల కబడ్డీ ఆటలో ఇంద్రకరన్ పాఠశాల విద్యార్థినులు ప్రథమస్థానాన్ని, చేరియాల విద్యార్థినులు రెండవస్థానాన్ని దక్కించుకున్నారు. ఖో-ఖో క్రీడల్లో చేరియాల విద్యార్థులు మొదటిస్థానంలో, వడ్డెనగూడ విద్యార్థులు రెండవస్థానంలో నిలిచినట్లు ఎంపిడిఓ శ్రీనివాస్ తెలిపారు.

## 4 మాసాలుగా జీతాలకు నోచుకోని కార్మికులు



మనూర్ ఉన్నతపాఠశాలలో మధ్యాహ్న భోజనం వండుతున్న కార్మికులు

**మనూర్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి వస్తున్న తాము గత నాలుగునెలలుగా వేతనాలు అందక అర్థాకలితో అలమటిస్తున్నామని మధ్యాహ్నభోజనం కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గత నాలుగుమాసాలుగా వేతనాలు అందించకుంటే తమ జీవనం ఎలా సాగుతుందని ప్రశ్నిస్తున్నారు. వంట సామగ్రి కోసం అప్పులు చేయాల్సి న దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు రావాల్సిన బిల్లులను వెంటనే చెల్లించాలని మధ్యాహ్నభోజనం కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

## మనిషి మనుగడకు పొగాకు హాని



కార్యక్రమంలో పొగాకు నియంత్రణ విభాగం అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి

**పుల్‌కల్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** పొగాకు వినియోగంతో మనిషి మనుగడ హానికరంగా అవుతుందని పొగాకు నియంత్రణ విభాగం జిల్లా పర్యవేక్షకులు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా బుధవారం తాడ్దాన్‌పల్లి టోల్ ప్లాజా, సుల్తాన్‌పూర్ జెఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల, శివంపేట, చౌటకూరు బస్టాండ్ కూడలి వద్ద అవగాహన కల్పించారు. ఈసందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పొగాకుతో తయారయిన వస్తువులను (చుట్ట, బీడి, సిగరేట్, జరదా, తంబాకు, గుట్కా, పాన్ మసాలా) వినియోగించడం మూలంగా అనారోగ్యానికి గురికావడం తథ్యమన్నారు. మానవ మనుగడకు ప్రమాదకరంగా ఉంటుందన్నారు. పొగాకు వినియోగంతో మనుషుల్లో హైపర్ టెన్షన్, నోటి క్యాన్సర్, శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు సంక్రమిస్తాయని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం సెక్షన్ 4 ప్రకారం నేరమని, అందుకు 200 రూపాయల జరిమాన విధిస్తామన్నారు. విద్యాలయాల చుట్టూ పొగాకు ఉత్పత్తుల అమ్మకం నిషేధమని గుర్తు చేశారు. కార్యక్రమంలో పోలీసుసిబ్బంది నర్సింలు, సరస్వతి పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడి





రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**రాయపోల్ డిసెంబరు 11, ప్రభాతవార్త:** అయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని గజ్వేల్ డివిజన్ ఏడిఏ బాబునాయక్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల పరిధిలోని రామారంలో ఆయిల్ ఫామ్ సాగుపై అలాగే వరి కొయ్యలు కాల్చడం ద్వారా కలిగే నష్టాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొత్తగా ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతులకు డ్రిప్, మొక్కలకు 90శాతం, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం సబ్సిడీ వస్తుందని తెలిపారు. అలాగే వరి కొయ్యలు కాల్చడం ద్వారా భూమిలో ఉండే కోట్ల సూక్ష్మ జీవులు కాలిపోతాయని దీని ద్వారా భూసారం తగ్గుతుందని రైతులకు సూచించారు. ఈ కార్యకమంలో మండల వ్యవసాయ అధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎస్సై సౌజన్య

**దూళిమిట్ట, డిసెంబరు 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని హైస్కూల్ విద్యార్థులకు మద్దూరు పోలీసులు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. బుధవారం మద్దూరు ట్రైనీ ఎస్సై సౌజన్య, ఏఎస్ఐ విజయ్ కుమార్‌లు పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ బ్యాంక్ పేరుతో వచ్చే ఫేక్ కాల్స్‌కు కాని, అపరిచితుల కాల్స్‌కు కాని స్పందించకూడదన్నారు. విద్యను అభ్యసించే దిశలో సోషల్‌మీడియా అకౌంట్లు అవసరం లేదన్నారు. అనవసరపు చాటింగ్‌లకు స్పందించవద్దని, ఆన్‌లైన్లో జరుగుతున్న మోసాలకు దూరంగా ఉండాలంటే మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే గంజాయి, గుట్కా, గుడుంబా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యపట్ల శ్రద్ధ కనబరిచి ఉన్నతస్థాయికి ఎదగాలని తెలిపారు.

## దరఖాస్తులను పరిశీలించిన ఇందిరమ్మ కమిటీ



లింగాపూర్ గ్రామప్రజలతో మాట్లాడుతున్న కమిటీ బృందం

**దూళిమిట్ట, డిసెంబరు 11, ప్రభాతవార్త:** మండలంలోని లింగాపూర్ గ్రామంలో గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను బుధవారం ఇందిరమ్మ కమిటీ బృందం పరిశీలించింది. కమిటీ కన్వీనర్, పంచాయతి కార్యదర్శి గడ్డం రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సందిటి లక్ష్మి, దూలం విజయ, గద్దల మహేందర్, శవాల్ల రాజయ్య, ఇరుమల ఐలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు గునుకుల రామ్‌రెడ్డి, ఆశావర్కర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై కేసులు



యువకులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్సై సౌజన్య

**దూళిమిట్ట, డిసెంబరు 11, ప్రభాతవార్త:** మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై కేసులు తప్పవని ట్రైనింగ్ ఎస్సై సౌజన్య తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని వాహనాదారులకు ఎస్సైతో పాటు ఏఎస్సై విజయ్ కుమార్ సిబ్బందితో కలిసి కౌన్సిలింగ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపే వాహనాదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని హెచ్చరించారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లపథకం



ఇందిరమ్మ ఇండ్ల కోసం సర్వే చేస్తున్న దృశ్యం

**సిద్ధిపేట రూరల్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఇందిర్మ ఇండ్లను మంజూరు చేస్తుందని సిద్ధిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్ధిపేట పట్టణంలోని 9వ వార్డులో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల కోసం అత్తు ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్తు మాట్లాడుతూ, గూడులేని నిరుపేదలకు గూడు నిర్మించి ఇవ్వడానికే సర్కారు ఇందిరమ్మ ఇండ్లపథకం తెచ్చిందన్నారు. గూడులేని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయడం జరుగుతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వొద్దన్నారు. ఎవరైనా డబ్బులు అడిగితే తనతో పాటు నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ దృష్టికి తీసుకరావాలన్నారు. గూడులేని ప్రతి నిరుపేద ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి పేదలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. అలాగే 29 వార్డులో సైతం సర్వేను ప్రారంభించారు. కార్యక్రమంలో 29వ వార్డు ఇంచార్జి రాషాద్, నాజ్జు, బబులు, ఫాయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మోహన్‌బాబును తక్షణం అరెస్టు చేయాలి



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

**రామాయంపేట, డిసెంబరు 11, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో కవరేజ్‌కు వెళ్లిన జర్నలిస్టులపై సినీనటుడు మోహన్‌బాబు దాడిచేయడం దారుణమని జర్నలిస్టుసంఘాల నాయకులు అన్నారు. రామాయంపేట మండల కేంద్రంలో బుధవారం టియూడబ్ల్యూజె (ఐజెయు), టియూడబ్ల్యూజె ఐ 143 ఆధర్యంలో జర్నలిస్టుసంఘాల నాయుకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం మోహన్‌బాబు మీడియా ప్రతినిధులపై దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ స్థానిక మెదక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం స్థానిక తహసీల్దార్ రజనీకుమారికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గాయపడిన జర్నలిస్టులకు ప్రభుత్వం సరైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. హత్యాయత్నానికి పాల్పడిన సినీనటుడు మోహన్‌బాబును వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్‌చేశారు లేనిపక్షంలో జర్నలిస్టుల సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం ఉధృతం చేస్తామని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జి. శ్రీనివాస్ శర్మ తెలిపారు. కార్యక్రమంలో రామాయంపేట జర్నలిస్టు జెఏసి అధ్యక్షులు బసన్నపల్లి మల్లేశం యాదవ్, ప్రధాన కార్యదర్శి పటేరి రాము, టియూడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు రమేష్‌గౌడ్, టియూడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా సంయుక్త కార్యదర్శి మర్కు నగేష్ సగర, టియూడబ్ల్యూజె ఐ 143 మండల అధ్యక్షులు బల్ల యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి కర్రె నరేందర్, చిన్న శంకరంపేట టియూడబ్ల్యూజె ఐ 143 ప్రధాన కార్యదర్శి సెలేంద్రి అరుణ్ యాదవ్, జర్నలిస్టు నాయకులు రాగి లింగం, రామారపు యాదగిరి సగర, తుజాల శ్రీనివాస్ గౌడ్, భైరవరెడ్డి, సర్దార్, సార్కు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## రసూలాబాద్‌లో సిఎం కప్ మండలస్థాయి పోటీలు

**కొమురవెల్లి, డిసెంబరు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రసూలాబాద్ లో బుధవారం మండలస్థాయి సిఎం కప్ పోటీలను నిర్వహించారు. కబడ్డీ తదితర క్రీడలను నిర్వహించారు. నక్రీడల్లో ప్రథమ బహుమతి రాసులాబాద్, ద్వితీయ బహుమతి ఐనాపూర్ గెలుచుకుంది. కార్యక్రమంలో మండల ఎంపిడివో శ్రీనివాస్‌శర్మ, పంచాయతీ కార్యదర్శి బాల్‌నరసింహ, తాజా మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్, పిఈటిలు శివాని, నర్సింలు, అన్ని గ్రామాల క్రీడాకారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతాజయంతి వేడుకలు



కృష్ణానందస్వామి ప్రవచనాలు వింటున్న భక్తులు

**రామాయంపేట, డిసెంబరు 11, ప్రభాతవార్త:** రామాయంపేట పట్టణంలో బుధవారం గీతాజయంతి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. స్థానికంగా ఉన్న గీతాభవనంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించారు. కామారెడ్డి నుండి శ్రీశ్రీశ్రీ కృష్ణానంద స్వామి హాజరై భక్తులకు ప్రవచనాలను వినిపించారు. రామాయంపేటలో ఉన్న గీత భవనంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా గీతా జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో చేసి, తెల్లవారుజామున నగర సంకీర్తన గావించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో గీతాజయంతి నిర్వాహకులు తొడుపునూరి చంద్రమౌళి, పల్లెర్ల రామలింగం, కూర అంజయ్య, గంగం అంజయ్య, మేర నరసింహులు, బల్ల రాజయ్య, తోట యాదగిరితో పాటు, మహిళలు, పలువురు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా యూత్‌కమిటీ ఎన్నిక



నియామకం పత్రం అందజేస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, డిసెంబరు 11, ప్రభాతవార్త:** ఆర్యవైశ్య మహాసభ జిల్లా యువ జన విభాగం నూతన కమిటీని బుధవారం సంఘం రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు తణుకు అంజనేయులు, జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు అయిత రత్నాకర్‌ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఆర్యవైశ్య మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు కొమురవెల్లి మండలానికి చెందిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా యూత్ అధ్యక్షులుగా మంకాల నాగేష్‌ను, సిద్దిపేటకు చెందిన పుల్లూరు శివకుమార్ ప్రధాన కార్యదర్శిగా, చేర్యాలకు చెందిన చిట్టా నాగరాజు కోశాధికారిగా, హుస్నాబాద్‌కు చెందిన తేరాల మారుతిలను అదనపు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికచేశారు. కార్యక్రమంలో కార్యదర్శులతో పాటు ఇతరులకు రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు తణుకు అంజనేయులు చేతుల మీదుగా నియామకం పత్రాలను అందజేశారు.

## మల్లన్నగుట్ట జాతర ఉత్సవాలు



జాతర ఉత్సవాలకు ముస్తాబైన మల్లన్న గుట్ట దేవాలయం

**సిర్గాపూర్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్ లో కొలువున్న శ్రీమల్లన్నగుట్ట దేవాలయం ద్వితీయ వార్షికోత్సవాలను పురస్కరించుకుని వారంరోజుల పాటు కొనసాగే జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయప్రాంగణంలో గణపతిహోమం నిర్వహించి జాతర ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. వారంరోజుల పాటు కొనసాగే జాతర ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం ఉంటుందని జాతర నిర్వాహకులు పేర్కొన్నారు. జాతర ఉత్సవాలకు భక్తులు పెద్దసంఖ్యలో చేరుకుని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు సూచించారు.

## సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



రక్తదానం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నేతలు

**జహీరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు బుధవారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని లైఫ్‌స్టైల్ కాంప్లెక్స్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బర్త్‌డే కేక్‌ను గిరిధర్‌రెడ్డి కట్ చేసి పార్టీ శ్రేణుల నోట్లను తీపి చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు జగమాలతో గిరిధర్‌రెడ్డిని సన్మానించి హ్యాపీ బర్త్‌డే చెప్పారు. లైఫ్‌స్టైల్ కాంప్లెక్స్ నుంచి సెట్విన్ కార్యాలయం వరకు కాంగ్రెస్ శ్రేణులు, గిరిధర్‌రెడ్డి అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. జన్మదినాన్ని పురష్కరించుకుని యూత్ కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధ ఉజ్వల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు, నియోజకవర్గంలోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటిసి సభ్యులు, మాజీ ఎంపిపి అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన సుధాకర్‌రెడ్డి

**నిజాంపేట్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని దాన్నారం గోపాల్‌రెడ్డి కుమార్తె వివాహం బుధవారం అంగరంగ వైభవంగా కొనసాగింది. వివాహ వేడుకలకు కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదవరెడ్డి, మోహన్‌రెడ్డి, రాధకిషన్ సేట్, రఘుపతిరెడ్డి, రాజు సేట్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల కల నేరవేర్చడానికే ఇందిరమ్మ కమిటీలు



జప్తినాచారంలో ఇందిరమ్మ కమిటీ నియామకం

**కొండపాక, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కోసం అర్హులైన నిరుపేదలను గుర్తించడానికే ఇందిరమ్మ గ్రామ కమిటీలను వేయడం జరుగుతుందని జిల్లా ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షుడు వద్దకొండ రవీందర్‌గౌడ్ అన్నారు. బుధవారం కొండపాక మండల పరిధిలోని జప్తినాచారంలో ఇందిరమ్మ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర ్భంగా అయన మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేలా ఇందిరమ్మ కమిటీలు గ్రామంలోని ఇంటింటికి తిరిగి అర్హులైన వారిని గురి ంచడం జరుగుతుందన్నారు. గ్రామస్తుల సమక్షంలో ఇందిరమ్మ కమిటీలను నియమించారు అనంతరం పంచాయతీ కార్యదర్శి రాణి అధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో పబ్బోజు వీరబ్రహ్మం, సుభాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాలొన్నారు.

## విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలి



విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న ఎంఈఓ సత్తయ్య

**కొండపాక, డిసెంబరు 12, ప్రభాతవార్త:** విద్యార్థులను రాబోయే పరీక్షలకు ఉపాధ్యాయులు సిద్ధం చేయాలని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య సూచించారు. బుధవారం లకుడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఈ నెలలో జరిగే ఎఫ్ఎల్ఎన్ మధ్యంతర పరీక్ష, ఎఫ్ ఎ 9 పరీక్షలు ఉన్నాయని వాటికి విద్యార్థ ్థను సిద్ధం చేయాలన్నారు. విద్యార్థ ్థుల విద్యా సామర్థ్యన్ని పరిక్షంచారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరీక్షించి శుచి శుభ్రతతో నాణ్యమైన భోజనాన్ని విద్యార్థ ్థులకు అందించాలని నిర్వహకులకు, ఉపాధ్యాయులకు సూచించారు.

## పుస్తెలు మట్టెల అందజేత

**కొమురవెల్లి, డిసెంబరు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంసాగర్ గ్రామానికి చెందిన వధువుకు బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పుస్తెమట్టెలు బహుకరించారు. ఈ సందర్భంగా బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయడంలోనే నిజమైన తృప్తి లభిస్తుందన్నారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో పేదలను ఆదుకోవడానికి మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కనపల్లి నరేందర్‌రెడ్డి, పెద్దలు దొడ్లనరసింహ్మారెడ్డి, సురేందర్‌రెడ్డి, కనకాచారి, రాజిరెడ్డి, శేఖర్, దాసరి శ్రీనివాస్, దుబ్బల అజయ్, వెంకటేష్,దాసు తదితరులు పాల్గొన్నారు.